# They go round the world on 'mobile home'

## Jennifer and Don started the tour from The Netherlands

B. Madhu Gopal

**VISAKHAPATNAM:** A young couple from The Netherlands, on a world tour on their modified Landrover (jeep), is organising programmes to raise donations for – Campus Challenge – a charity home for disabled children at Poosapatirega in Vizianagaram district.



**ON A MISSION:** *Jennifer and Don in Visakhapatnam during their trip round the world.*

- They are collecting funds for a charity home
- The couple raised 7,000 Euros back home to buy a jeep for the purpose

Jennifer Joedo, 29, and Don Engelbracht, 30, who commenced their tour in The Netherlands on September 1, 2008, have already covered 16,000 km driving through Germany, Austria, Italy, Greece, Turkey, Iran, Pakistan, Nepal and India.

The couple has been nurturing a dream to explore the world since their college days. "I was inspired by a couple who undertook a motorcycle tour from The Netherlands to India," recalls Mr. Don.

### Long-cherished dream

Jennifer was an event manager and Don worked in online marketing for six years. They quit their jobs and sold their houses to realise their long cherished dream. They bought a Landrover and got it converted into a 'mobile home' to follow their dream. They have all the convenience to work, cook, take rest and bathe from their convenience of their 'home' anywhere in the world.

The warmth of the people wherever they went touched their hearts. They were, however, moved by the plight of the poor and disabled children in various countries. They decided to raise funds for charity works.

How did they come to know of Campus Challenge? "We were surfing the Internet, when we came across Campus Challenge, a joint initiative of Ardar, Visakhapatnam, and Friends Indeed, the Netherlands". The organisation has been working for improvement of the conditions of remote fisher villages north of Vizag since 2002. Their latest project is a facility for children with disability. The couple raised 7,000 Euros back home to buy a jeep for the Campus Challenge project. They arrived in Visakhapatnam a month ago and have been raising funds locally also in coordination with the Rotary and Lions Clubs. "We appeal to the local public to donate their unwanted things in working condition for the benefit of these children."

"India is a great country and the people are warm and friendly towards guests. But, poor traffic discipline makes it difficult to drive," they say.

Their objective is to conclude their trip in Australia in about a year.

VZ-VZ

# విదేశీ జంట సాహసయాత్ర



విశాఖపట్నం, మార్చి 7 (న్యూస్‌లీడర్): ప్రపంచ వ్యాప్త పర్యటన చేస్తున్న తాము విశాఖలో ఆర్డర్స్ సంస్థ అంగవైకల్యం వున్న వారికి చేస్తున్న సేవకు ఆకర్షితులై ఇక్కడికి వచ్చామని డాన్ అన్నారు. శనివారం హోటల్ పామ్ బీచ్‌లో ఏర్పాటు చేసిన విలేకరులతో నెదర్‌ల్యాండ్స్ జంట డాన్, జెన్నిఫర్ మాట్లాడుతూ ఆరు నెలల క్రితం నెదర్‌ల్యాండ్స్‌లో తమ ప్రయాణం ప్రారంభించి జర్మనీ, ఆస్ట్రియా, ఇరాన్, పాకిస్తాన్ మీదుగా భారత్ చేరుకున్నామని చెప్పారు. విశాఖలో ఆర్డర్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి.వి.రమణ అంగవైకల్యం, ఏ విధమైన ఆధారం లేని పిల్లల కోసం చిల్డ్రన్ విలేజ నిర్మిస్తున్నారని తెలుసుకొని ఇక్కడకు వచ్చామని చెప్పారు. ఈ విలేజ కోసం ఇక్కడే నిధులు సేకరించి తాము సహాయం చేయదల్చుకొన్నట్లు చెప్పారు.



## అనాధ బాలల సేవలో

# నెదర్లాండ్ దంపతులు

విశాఖపట్నం, మార్చి 7 (ఆన్‌లైన్): అనాధ బాలలకు సేవచేసేందుకు నెదర్లాండ్‌కు చెందిన జెన్నీఫర్ జయోడొ, డాన్ ఎంజెల్‌బ్రచ్ట్‌లు ప్రపంచయాత్రను సాగిస్తున్నారు. ఈ మేరకు విశాఖపట్నం చేరిన ఈ కపుల్స్ శనివారం ఇక్కడి మీడియాతో మాట్లాడారు. గత ఏడాది సెప్టెంబర్ ఒకటవ తేదీన హాలెండ్‌లో తమ యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జర్మనీ, ఇటలీ, గ్రీస్, ఇరాన్, పాకిస్తాన్, నేపాల్, టర్కీ వంటి దేశాల్లో పర్యటించినట్లు చెప్పారు. తమ వెంట తెచ్చుకున్న వాహనంలో సమీప ప్రాంతాల్లో పర్యటిస్తూ బాలల స్థితిగతులు, సామాజిక పరిస్థితులను గురించి తెలుసుకుని అవసరమైన సేవలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఫ్రెండ్ ఇండీడ్ అంతర్జాతీయ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న అనాధ బాలల ఆశ్రమాలను సందర్శిస్తున్నామన్నారు. ఈ కేంద్రాల అవసరార్థం విరాళాల సేకరణ చేపడుతున్నామన్నారు. విశాఖలోని ఆర్డర్ స్వచ్ఛంద సేవాసంస్థ డైరెక్టర్ డాక్టర్ వివి రమణ మాట్లాడుతూ కోనాడ జంక్షన్ పూసపాటిరేగ గ్రామంలో చిల్డ్రన్ విలేజ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనాధ బాలలకు విద్యా, వైద్య, వసతి సౌకర్యాలు అందించి వారి బంగారు జీవనానికి బాసటగా నిలవాలని ప్రయత్నిస్తున్నామన్నారు. ఇంటర్నెట్ ద్వారా తమను సంప్రదించిన ఈ విదేశీ యాత్రికులు ఈ బాలల గ్రామానికి సేవ చేసేందుకు ఆసక్తిని కనబరుస్తున్నారన్నారు. విలేఖరుల సమావేశంలో నిర్వాహక సంస్థ ప్రతినిధి చౌదరి పాల్గొన్నారు.

# నెదర్లాండ్ దంపతుల సాహస యాత్ర

**న్యూస్‌టుడే-విశాఖపట్నం**

నెదర్లాండ్‌కు చెందిన యువ దంపతులు వీరు. ప్రపంచాన్ని చుట్టి రావాలన్నది చిరకాల వాంఛ. ఆరేళ్లపాటు వివిధ హోదాల్లో పనిచేయగా వచ్చిన మొత్తాన్ని పొదుపు చేశారు. వీటితో నవంబరు 1న ప్రత్యేక వాహనంలో యాత్ర ప్రారంభించారు. ఇప్పటివరకు నాలుగు దేశాల్లో పర్యటించి 16 వేల కిలో మీటర్లు ప్రయాణించి శనివారం విశాఖపట్నం చేరుకున్నారు. ఆర్డర్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డాక్టర్ వి.వి.రమణ వీరికి స్వాగతం పలికారు. నెల రోజులపాటు దంపతులిద్దరూ స్థానికంగా ఉండి ఆర్డర్ ఆధ్వర్యంలో వికలాంగులైన పేద చిన్నారుల కోసం నిర్మిస్తున్న గ్రామం కోసం విరాళాలు సేకరిస్తారు. ఇప్పటికే తమ వంతుగా కొంత సహాయం అందించిన వీరు ప్రజల నుంచి విరాళాలు, చిన్నారులకు అవసరమైన వస్తువులు సేకరించాలని యోచిస్తున్నట్లు శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డాన్ ఎంగిల్ బ్రాక్ (30), జెన్నీఫర్ జ్యోడో (29)లు ఇప్పటివరకు యూరప్, టర్కీ, ఇరాన్, పాకిస్థాన్ వంటి దేశాల్లో పర్యటించి కొన్ని రోజుల కిందట భారత్‌లో అడుగుపెట్టారు. విశాఖపట్నం-విజయనగరం జాతీయ రహదారిలో వికలాంగులైన అనాధ చిన్నారుల కోసం ఆర్డర్ సంస్థ ప్రత్యేక గ్రామాన్ని నిర్మిస్తోంది. ఈ విషయాన్ని నెట్‌లో చూసిన ఈ యువ దంపతులు తమ వంతు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. గ్రామానికి ఒక వాహనాన్ని కేటాయించారు. బ్రాక్, జెన్నీఫర్ దంపతులు ప్రపంచ యాత్ర కోసం వినియోగించిన వాహనంలో సమస్త సౌకర్యాలు ఉన్నాయి. వంట చేసుకోవడం నుంచి నిద్రపోయే వరకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. సమాచార వ్యవస్థ కోసం ప్రత్యేక యాంటీన్నా బిగించారు. యాత్రకు ఆస్ట్రేలియాలో ముగింపు ఇవ్వాలని భావిస్తున్నట్లు వారు తెలిపారు.



వాహనంలో నవ దంపతులు